



# కరపత్రం

SINCE 2014

బుధవారం ఏప్రిల్ 30 2025 సంపుటి :0 సంచిక :198 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# మిస్ వరల్డ్

## పోటీలకు పటిష్ట ఏర్పాట్లు







- లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు
- చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్29 మిస్ వరల్డ్ పోటీలను అ÷–యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. పేజి 2లో

## భానుడి భగభగ..

### జగిత్యాలలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు



మిగతా 2లో

## భారాస నేతల నిర్లక్ష్యమే

### 'కాళేశ్వరం'ని దెబ్బతీసింది: ఉత్తమ్



మిగతా 2లో

## హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వాసుల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు, వారు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడంతో హైదరాబాద్‌లో ఉన్నవారు తిరుగు ప్రయాణం కట్టారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు దేశాన్ని విడిచి వెళ్లేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో పాకిస్థానీలు దేశం విడిచి హుటాహుటిన తమ దేశానికి పయనమయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న పాకిస్థాన్ వాసులను గుర్తించిన పోలీసులు.. పేజి 2లో

## భూభారతి చట్టం దేశానికి రోల్

### మోడల్‌గా నిలుస్తుంది: మంత్రి పొంగులేటి



షట్‌పల్లి: చట్టం పేద ప్రజలకు చుట్టంలా ఉండాలనే భూభారతి చట్టం రూపొందించామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా షట్‌పల్లిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులు చూడలేక మాజీ సీఎం కేసీఆర్‌కు దుఃఖం వస్తోందన్నారు. ప్రతిష్మాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పేజి 2లో

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి



- ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు
- మంత్రి సీతక్క వెల్లడి

ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. పేజి 2లో

## విద్యార్థినులపైకి దూసుకెళ్లిన బొలేరో వాహనం.. ఇద్దరి మృతి

బొలేరో వాహనం ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటన జోగులాంబ జిల్లా గద్వాలలో చోటుచేసుకుంది.



2లో

## తెలంగాణ టెన్త్ ఫలితాలు

తెలంగాణలో లక్షలాది మంది విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది.



2లో

## భూదాన్ భూముల వ్యవహారం..

### హైకోర్టును ఆశ్రయించిన ఐపీఎస్‌లు



భూదాన్ భూముల వ్యవహారంపై పలువురు ఐపీఎస్ అధికారులు హైకోర్టును ఆశ్రయించారు.

2లో

## ఆ పాక్ జాతీయుల్లో శౌర్యచక్ర గ్రహీత తల్లి



60 మందిని పాక్ జాతీయులను తిప్పిపంపే చర్యలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం చేపట్టింది. ఈ జాబితాలో శౌర్యచక్ర గ్రహీత తల్లి కూడా ఉన్నారు.

2లో

# ఆ పాక్ జాతీయుల్లో శౌర్యచక్ర గ్రహీత తల్లి

మొదటిపేజీ తరువాయి

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వలసదారులు, జాతీయులు భారత్‌ను విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్ నుంచి 60 మంది పాకిస్థానీయులను స్వదేశానికి తిప్పిపంపేందుకు అధికార యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ఆ జాబితాలో శౌర్యచక్ర గ్రహీత తల్లికూడా ఉన్నారని అధికారులు తెలిపారు జమ్మూకశ్మీర్‌లో వివిధ ప్రాంతాల్లో ఉంటున్న 60 మంది పాక్ జాతీయులను ప్రభుత్వం గుర్తించింది. వారిని వాఘా సరిహద్దులో పాక్ అధికారులకు అప్పగించనున్నారు. జమ్మూ-కశ్మీర్‌లో 2010 పునరావాసం విధానం కింద కశ్మీర్ వచ్చిన మాజీ ఉగ్రవాదుల భార్యలు (వీరు పాకిస్థాన్‌కు చెందినవారు) ఉన్నారు. ఇక ఈ 60 మందిలో కానిస్టేబుల్ ముదాసిర్ అహ్మద్ షేక్ తల్లి షమీమా అక్తర్ కూడా ఉన్నారు. 2022లో ఉగ్రవాదులతో పోరాడుతూ అహ్మద్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన జమ్మూకశ్మీర్ పోలీసు విభాగం నిర్వహించే అండర్ కవర్ ఆపరేషన్‌లో సభ్యుడిగా ఉండేవారు.

అయితే ఆయన మరణానంతరం కేంద్ర ప్రభుత్వం శౌర్యచక్ర పురస్కారాన్ని ప్రకటించింది. దానిని 2023లో షమీమా, ఆమె భర్త కలిసి రాష్ట్రపతి నుంచి స్వీకరించారు. “షమీమాది పాక్ ఆక్రమిత కశ్మీర్. అది మన భూభాగం. ఆమె అక్కడి నుంచి 20 ఏళ్ల వయసులో ఇక్కడకు వచ్చింది. 45 ఏళ్లుగా ఇక్కడే నివసిస్తోంది. పాకిస్థానీలను మాత్రమే బహిష్కరించాలని మోదీ, అమిత్‌షాను కోరుతున్నాను” అని ముదాసిర్ అంకుల్ బంధువు మీడియా ఎదుట అభ్యర్థించారు. గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లెఫ్టినెంట్ గవర్నర్.. ముదాసిర్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు కూడా. 1990ల్లో మహమ్మద్ మక్సూద్‌ను షమీమా వివాహం చేసుకున్నారు. మక్సూద్ విశ్రాంత పోలీసు అధికారి. ముదాసిర్ జ్ఞాపకార్థం బారాముల్లాలోని ప్రధాన పట్టణ కూడలికి షహీద్ ముదాసిర్ చౌక్ అని పేరు కూడా పెట్టారు.

ఇదిలా ఉంటే.. జమ్మూ-కశ్మీర్‌లో 2010 పునరావాసం విధానం కింద కశ్మీర్ వచ్చిన మాజీ ఉగ్రవాదుల పాకిస్థానీ భార్యలు భారత్‌ను విడిచి వెళ్లడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము పాకిస్థాన్ వెళ్లడం కంటే తమను చంపేసి సంచుల్లో మృతదేహాలను పాకిస్థాన్‌కు పంపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్, భాజపా మధ్య ‘ఫొటో’ వార్!




కేంద్రంలో అధికార భాజపా, విపక్ష కాంగ్రెస్ పార్టీ మధ్య మాటల యుద్ధం నెలకొంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనపై నిర్వహించిన కీలక సమావేశానికి ప్రధాని మోదీ గైర్హాజరును తప్పుబడుతూ.. సామాజిక మాధ్యమాల్లో ఓ ఫొటోను ఉంచింది. దీన్ని ఖండించిన భాజపా.. కాంగ్రెస్ వ్యవహారశైలిని తూర్పారపట్టింది. రాహుల్ గాంధీ పోలికలతో కూడిన ఓ ఫొటోతో బదులిచ్చింది. అసలేం జరిగింది అంటే?

పహల్గాం దాడి ఘటనపై తొలుత అత్యున్నత సమావేశం నిర్వహించిన కేంద్రం.. మరుసటి రోజు అఖిలపక్ష సమావేశం జరిపింది. ఈ సమావేశానికి ప్రధాని మోదీ దూరంగా ఉన్నారు. అదే రోజు బిహార్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. దీన్ని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తప్పుబట్టారు. ఇదే అంశంపై సోమవారం ఆ పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఓ ఫొటోను ఉంచింది. ‘బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయంలో గాయబ్’ అనే క్యాప్షన్‌తో ఓ ఫొటోను ఉంచింది. నేరుగా ప్రధాని మోదీ పేరును గానీ, ఫొటోను గానీ ప్రస్తావించనప్పటికీ.. దుస్తులు, ఆహార్యం మోదీని పోలి ఉండడంతో భాజపా ప్రతి విమర్శలకు దిగింది.

కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌తో చేతులు కలిపి ఆ భాష మాట్లాడుతోందని భాజపా ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ప్రధానిని ఆ పార్టీ లక్ష్యంగా చేసుకుందని విమర్శించారు. ఆ పార్టీ కూడా రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుంది. ఆ పార్టీ అధికార ప్రతినిధి ఆర్‌పీ సింగ్.. ‘పాకిస్థాన్ స్నేహితుడు’ అనే ట్యాగ్‌లైన్‌తో ఓ ఫొటోను పోస్ట్ చేశారు. రాహుల్ గాంధీ పేరును ఎక్కడా ప్రస్తావించనప్పటికీ.. తెలుపు రంగు టీషర్ట్, క్యాప్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో కత్తి పట్టుకున్న ఫొటోను తన ఎక్స్ ఖాతాలో ఉంచారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం మరోసారి సమావేశం కానుంది.

## పహల్గాం దాడి.. మా ఉద్వేగాలతో ఆడుకోవద్దు: మృతుడి భార్య అభ్యర్థన

పహల్గాం ఉగ్రదాడి తో దేశం ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన సంతోష్ జగ్‌దలే సతీమణి ప్రగతి జగ్‌దలే నేతలకు ఓ విజ్ఞప్తి చేశారు. ఈ దాడిని రాజకీయం చేయొద్దని, తమ ఉద్వేగాలతో ఆడుకోవద్దని కోరారు. మహారాష్ట్ర కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. ఉగ్రవాదులకు కులం, మతం లేదని వాడెట్టివార్ అన్నారు. పర్యాటకులను కాల్చేముందు వారి మతం గురించి అడిగారంటున్న వాదనపైనా అనుమానం వ్యక్తంచేశారు. ఆ నేత వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. ఈ క్రమంలోనే ప్రగతి పుణెలో మీడియాతో మాట్లాడారు. “ఇప్పటికీ ఆ ఉగ్రదాడి భయం మమ్మల్ని వీడలేదు. నేను కళ్లు మూసుకున్నప్పుల్లా.. రైఫిల్ పట్టుకున్న వ్యక్తి కనిపిస్తాడు. ఉగ్రవాదాన్ని దగ్గరి నుంచి చూశాం. విద్వేషపూరిత మాటలు విన్నాం. సరిగా నిద్రపోయి ఎన్నిరోజులైందో. ఈ ఘటనను రాజకీయం చేయొద్దు. మా ఉద్వేగాలతో ఆడుకోవద్దని నేతలందరినీ కోరుతున్నా” అని ఆమె అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఆ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో మహారాష్ట్రకు చెందిన సంతోష్ జగ్‌దలే ఒకరు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది.

# భారాస నేతల నిర్లక్ష్యమే ‘కాళేశ్వరం’ని దెబ్బతీసింది: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ‘ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి’ అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే.. ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందన్నారు. “వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది.

తుమ్మిడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు.

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయింది” అని ఉత్తమ్ మండిపడ్డారు.

# విద్యార్థినులపైకి దూసుకెళ్లిన బొలేరో వాహనం.. ఇద్దరి మృతి

మొదటిపేజీ తరువాయి

గద్వాల: గద్వాలలో బొలేరో వాహనం బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన నిలబడి ఉన్న విద్యార్థినుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందగా.. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం కొందరు నర్సింగ్ విద్యార్థినులు కాలేజ్ నుంచి హాస్టల్‌కు వెళ్లేందుకు బస్టాప్‌లో నిలబడి ఉండగా.. వారిపైకి వాహనం దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటన అనంతరం బొలేరో వాహనం డ్రైవర్ పరారయ్యాడు. స్థానికులు క్షతగాత్రుల్ని సమీప ఆస్పత్రికి తరలించారు.

### మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి

ఈ ప్రమాద ఘటనపై మంత్రి దామోదర రాజనరసింహ విచారం వ్యక్తం చేశారు. ఇద్దరు నర్సింగ్ విద్యార్థినుల మృతి పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి ఆదేశించారు. దీంతో ఈ ప్రమాదంలో గాయపడిన విద్యార్థినులకు వైద్య సాయం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో లక్షలాది మంది విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం ఒంటి గంటకు రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పరీక్షల విభాగం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వరకు రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరగ్గా.. దాదాపు 5లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం, మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావడంతో అధికారులు ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను results.eenadu.net లో ఒక్క క్లిక్‌తోనే పొందొచ్చు.

ఇకపై మార్కుల మెమోలు ఇలా..

ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏఇచ్చేవారు. కానీ, ఇక నుంచి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, అంతర్గత పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరుస్తారు. చివరకు విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా అనే వివరాలను పేర్కొంటారు. ఇంకా బోధనేతర కార్యక్రమాల(కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించి గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# భూదాన్ భూముల వ్యవహారం.. హైకోర్టును ఆశ్రయించిన ఐపీఎస్‌లు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భూదాన్ భూముల వ్యవహారంపై పలువురు ఐపీఎస్ అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. ఇదే అంశంపై ఈ నెల 24న విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 27 మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ భాస్కర్‌రెడ్డి సింగిల్ బెంచ్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తాజాగా కొందరు ఐపీఎస్ అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. వీరిలో మహేశ్‌భగవత్, స్వాతి లక్రా, సౌమ్యా మిశ్రా ఉన్నారు.

భూదాన్ భూముల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో సీబీఐ, ఈడీలతో దర్యాప్తు చేయించాలని కోరుతూ మహేశ్వరం మండలానికి చెందిన బిర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి ఏప్రిల్ 24న విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం.. ప్రాథమికంగా రికార్డులను పరిశీలిస్తే నాగారంలోని 181, 182, 194, 195 సర్వే నంబర్లలోని భూములు భూదాన్ బోర్డుకు చెందినవని తేలుతోందని స్పష్టం చేశారు. పిటిషన్‌లో ఉన్నతాధికారులపై తీవ్రమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో వారి ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి అవకాశం ఉందని పేర్కొన్నారు.

హైకోర్టు తన విచక్షణాధికారంతో సామాజిక ఆస్తి పరిరక్షణలో భాగంగా ఈ పిటిషన్‌పై విచారణ ముగిసేదాకా ఆ సర్వే నంబర్లలోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేదాకా ఆ భూముల్లో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయరాదని, అన్యాక్రాంతం చేయడానికి వీల్లేదని ప్రతివాదులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పలువురు ఐపీఎస్‌లు హైకోర్టును ఆశ్రయించారు.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

మొదటిపేజీ తరువాయి

అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీ-వల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

మొదటిపేజీ తరువాయి

వారు వెంటనే నగరం విడిచి పెట్టిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడుతున్నారు. తాజాగా నలుగురు పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడి పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. ఆ నలుగురిలో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, మరో బాలుడు ఉన్నారు. వీరంతా కూడా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ మీదగా పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. నలుగురు పాకిస్తానీలు ఆదివారమే హైదరాబాద్ నుంచి వెళ్ళిపోయారు. తెలంగాణలో మరికొంత పాకిస్తానీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు వెరిఫై చేస్తున్నారు. పాకిస్థానీలకు గడువు ముగింపు ఉండటంతో నిన్నటి వరకు నలుగురు పాకిస్థానీలు వెళ్ళిపోయినట్టు- అధికారులు చెబుతున్నారు. కాగా.. కేంద్రం ఆదేశాలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు. అయితే వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాపై ఉన్నారని, మిగిలిన వారందరికీ లాంగ్ టర్మ్ వీసాలు కలిగి ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో షార్ట్ టర్మ్ వీసా ఉన్న నలుగురు పాకిస్థానీలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా హైదరాబాద్ పోలీసులు నోటీ-సులు జారీ చేశారు. గడువులోపు దేశం విడిచి వెళ్లని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరికాలు జారీ చేశారు. ఈ క్రమంలో నలుగురు పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లిపోయారు. అయితే పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి వెళ్లేందుకు ఏప్రిల్ 29 వరకు కేంద్ర ప్రభుత్వం డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. మెడికల్ పరంగా వచ్చిన వారికి కూడా ఈరోజు వరకు గడువు విధించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అలర్ట్ అయి.. పాకిస్థానీలను గుర్తించి వారిని దేశం విడిచి వెళ్లాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. దీంతో నేటితో గడువు ముగియనుండటంతో ఇప్పటికే అనేక మంది పాకిస్థానీలు తమ దేశానికి తిరుగుముఖం పట్టారు.

# భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుంది: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్టు మండలాల్లోని భూసమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు మాట వినలేదని కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేశారని విమర్శించారు. పది రోజుల్లోనే గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.ం

# భానుడి భగభగ..

## జగిత్యాలలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలో అత్యధికంగా 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో 44.3 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా మెందోరాలో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. వివిధ జిల్లాల్లో మంగళవారం నమోదైన ఉష్ణోగ్రతల వివరాలను పరిశీలిస్తే..

# మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఔదార్యం

- కార్యకర్త కుటుంబానికి సహాయం
- ప్రమాదంలో మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీ చామకూరి మల్లారెడ్డి





**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ మండలం మైసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త మహేంద్ర చారి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీ చామకూరి మల్లారెడ్డి గారు మృతుని ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్లారెడ్డి గారు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.మా కార్యకర్త అంటే మా కుటుంబ సభ్యుడిని, కుటుంబ సభ్యుని మంచి చెడులు పంచుకోవడం మా కర్తవ్యం అని మల్లారెడ్డి గారన్నారు.మా కార్యకర్త దివంగత మహేంద్ర పిల్లలను, కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. మహేంద్ర కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని మేడ్చల్ ఎమ్మెల్యే శ్రీ మల్లారెడి గారు తెలియజేసారు.

# తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**- నేటి మొదలు రెండు రోజుల పాటు ఉత్సవాలు**





అంకతి భరత్, జర్నలిస్ట్ మెట్టుపల్లి జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల తిమ్మాపూర్ గ్రామం లోని అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.బుధవారం అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి ముస్తాబయింది.మహోత్సవంలో భాగంగా బుధవారం స్వామి వారికి అభిషేకం, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనము, రక్షాభంధనం, అంకురారోపణం, స్థాపిత మండపారాధన, ధ్వజారోహణం, గరుడ కళ్యాణం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు వెంకటేశ్వర చార్యులు తెలిపారు.అలాగే గురువారం స్థాపిత మండపారాధన, పంచసూక్త హోమము, భేరితాడన పూజవిధి, బలిహరణము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే శుక్రవారం స్థాపిత మండపారాధన, స్థాపిత హోమము స్వామి వారి ఎదురుకోలు, "శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి కళ్యాణం అన్నదానం, మహా పూర్ణాహుతి, ఆశీర్వచనం. సాయంత్రం రథయాత్ర, బలిహరణం, ఉంజల్ సేవ, ఏకాంతసేవ నిర్వహించినట్లు తెలిపారు.శుక్రవారం స్వామివారి కళ్యాణం అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు లోక రమణ రెడ్డి, ధర్మారపు సుధాకర్, బోడ రమేష్ తదితరులు వివరాలు తెలియజేశారు.

# తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**



- జెండా అవిష్కరణ చేస్తున్న నాయకులు

తెలంగాణ జన సమితి పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో కోత్తబస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ జన సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు ఏశాల గంగారెడ్డి జండా ఆవిష్కరించారు. అనంతరం జనసమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పై పోరాటం లో తెలంగాణ జన సమితి పార్టీ ముందు ఉంటుంది, నిరంతరం ప్రజా సమస్యలపై, విద్యార్థి-నిరుద్యోగ సమస్యపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ అని మరియు రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిజెయస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్ , ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు కంతి రమేష్ , మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి , నాయకులు కాట దశరథ్ రెడ్డి, కంతి లింగారెడ్డి, కంతి ప్రశాంత్, గోవర్ధన్ , ఒద్దె మోహన్,బద్దీ రాములు,జిల్లా రాజేందర్, నాగులపేట నరసయ్య, పెద్దరాజ్యం, గజ్జ రమేష్, గజ్జ శేఖర్, కంతి రాకేష్, కల్లెడ స్వామి, కంతి గంగాధర్, కచ్చకాయల వసంత్, పత్తి రెడ్డి శ్రీనివాస్, గట్టు మల్లయ్య, ఎండి. సలీం, హన్మాండ్లు, గుమ్మడి నర్సయ్య, గడసంద రవి, నాచుపల్లి తిరుపతి, కనక ముత్తయ్య,కనక పోషయ్య,గొర్రె శ్రీనివాస్,సుంకే రాజన్న,తిమ్మని బావయ్య,కనక రాజేశ్వర్,సున్నం పెద్ద ముత్తన్న, నాచుపల్లి తిరుపతి,కనక వెంకట్, మరియు తెలంగాణ జన సమితి యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నార్మల్ డెలివరీకి సిబ్బంది కృషి చేయ్యాలి

- ఇబ్రహింపట్నం పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ
- జగిత్యాల జిల్లా వైద్యాధికారి ప్రమోద్

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**



పాపను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీ ప్రమోద్

నార్మల్ డెలివరీకి వైద్య సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా వైద్యాధికారి శ్రీ ప్రమోద్ అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో డియం ఆండ్ హైచ్ఓ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా అసుపత్రిలో మంగళవారం జరిగిన సాదరణ కాన్పును, నవ శిశువును పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతు సిబ్బంది సాధారణ కాన్పుకు సహకారాన్ని అందచేసి ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలన్నారు.అనతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా డీఎం అండ్ హెచ్ఓపై హేయంగా ప్రవర్తించడం సరికాదు

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుస్తున్న స్కానింగ్ మిషన్ ను చెక్ చేయడానికి వచ్చిన జిల్లా డీఎం అండ్ హెచ్ఓ అన్న ప్రసన్న పై హాస్పటల్ నిర్వాహకులు హేయంగా ప్రవర్తించడాన్ని గోదావరిఖని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్ఎఫ్ అద్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మమత హాస్పిటల్ లో పర్మిషన్ లేకుండా స్కానింగ్ మిషన్ ను నడిపడమే కాకుండా చట్ట వ్యతిరేకమైన లింగ నిర్ధారణ చేస్తున్నారని సమాచారం మేరకు ఒక అధికారిగా హాస్పిటల్ చెకింగ్ కు వచ్చిన డీఎం అండ్ హెచ్ఓపై హాస్పటల్ సిబ్బంది, నిర్వాహకులు దురుగుగా ప్రవర్తిస్తూ స్కానింగ్ రూమ్ ను చూపించకుండా, రూమ్ తాళాలు లేవంటూ దళిత అధికారిని ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. ఆ అధికారిని నాలుగు గంటల పాటు ముప్పుతిప్పలు పెట్టిన తన డ్యూటీని సక్రమంగా నిరహించి పర్మిషన్ లేకుండా ఉన్న స్కానింగ్ మిషన్ బయటకు తీయడం జరిగిందన్నారు. సమాజంలో మహిళల సంఖ్య తగ్గుతున్న తరుణంలో లింగ నిర్ధారణ చేయొద్దని చట్టం ఉన్నా కూడా చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలకు ఆ అధికారి ఉపక్రమిస్తే అధినందించాల్సింది పోయి తిరిగి ఆ అధికారిపైనే రిటర్న్ కేసు దాఖలు చేశారని దానికి ఇక్కడి ఐఎంఏ సభ్యులు, రాజకీయ నాయకులు సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. ఈ విషయంలో రామగుండం ఎమ్మెల్యే కూడా స్పందించి దళిత అధికారిపై దాడికి ఉపక్రమించిన వారిపై చర్యలు తీసుకునే ఆదేశించాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా వ్యవహరించే అధికారులకు అందరూ అండగా నిలవాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి ఎరుకు మనోహర్, పులిపాక ప్రవీణ్, ఇరుగురాళ్ళ సంతోష్, గాజుల రాజ్ కుమార్, కాదాసి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గంలో ఉగ్రవాదుల దాడిని ఖండించిన సీనియర్ సిటిజన్ సభ్యులు



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

పహల్గంలో ఉగ్రవాదులు హిందువులపై కాల్పులు జరిపి 27 మందిని చంపడాన్ని గోదావరిఖని సీనియర్ సిటిజన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు పీటీ స్వామి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కాశ్మీర్ లో ప్రశాంతమైన వాతావరణాన్ని తీసుకువచ్చారని అలాంటి చోట పాకిస్తాన్ ఉగ్రవాదులు అశాంతిని రేకెత్తించేలా హిందువులపై కాల్పులు జరిపి 27 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని, పాకిస్థాన్ చర్యలను ప్రతిఘటించడానికి భారతదేశ ప్రజలంతా ప్రధాని నరేంద్ర మోడీ వెంట నడవాలని కోరారు. ఉగ్రవాదులకు అండగా నిలుస్తున్న పాకిస్థాన్ పై ప్రధాని మోడీ యుద్ధం ప్రకటించకుండా తెలివిగా అంతకంటే విలువైన పాకిస్తాన్ కు వెళ్ళే సింధూ జలాలను ఆపారని తెలిపారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను భారతదేశానికి అప్పగించి, భారతదేశ ప్రజలను క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో సీనియర్ సిటిజన్ సభ్యులు గంట సత్తయ్య, సుంక లక్ష్మీనారాయణ, జాక సత్యనారాయణ, రాంచందర్ రావు,జైహింద్, ఆగమ రెడ్డి, రఘుపతి, ప్రకాష్ రెడ్డి,నారాయణ రెడ్డి, వేపూరి రాములు, ఎల్లాగౌడ్, నాగరాజు, కోట కనకయ్య, రమణ బాబు, కోటగిరి వాసు, బట్టల వెంకటి, చంద్రమౌళి, మెతుకు లచ్చన్న, అబ్బ రాజిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాకా ఇండస్ట్రీస్ ఆటమ్ ఈ-బైక్ ప్రారంభించిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ


**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



పునరుత్పాదక ఇంధన రంగాన్ని పురోగమింపజేసే దిశగా రాహుల్ గాంధీ మంగళవారం రాయ్‌బరేలీలో విశాకా ఇండస్ట్రీస్ రూపొందించిన ఆటమ్ సోలార్ రూఫ్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని, గ్రీన్ మోబిలిటీ పరిష్కారాలను వేగవంతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు పడింది. ఈ ప్రారంభ వేడుకలో ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు, ఆటమ్ ఈ-బైక్లను కూడా ప్రారంభించారు. ఈ ఆవిష్కారాలు విశాకా ఇండస్ట్రీస్ పర్యావరణ అనుకూలమైన, ఆవిష్కరణాత్మక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మెల్యే డా.వివేక్, కారెస్పాండెంట్, డా. బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థలు సరోజ గడ్డం, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు, విశాకా ఇండస్ట్రీస్ జేఎండీ వంశీ గడ్డం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని మున్సిపల్ కార్యాలయం ఎక్కిన వికలాంగుడు

**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 29**




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లు తెలంగాణ రాష్ట్రానికి రాగానే అవి ఇందిరమ్మ పేరు మార్చి పేద ప్రజలకు వికలాంగులకు మొండి చేసి చూపుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇండ్లు ఇస్తున్నారని దానికి ప్రభుత్వ అధికారులు మద్దతు తెలపడం సిగ్గుచేటని ఒక వికలాంగుడు మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేయడం జమ్మికుంట ప్రజల నీ విస్మయానికి గురిచేస్తుంది.అట్టి విషయాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వచ్చిన ఇండ్లను ఆ పేరుతోనే విడుదల చేయాలని అధికారులు పేరు మార్చడం తప్పు పడుతున్నామని అన్నారు, అలా జరిగిన పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు.

# రామగుండం ఏరియా -1లో అధికారుల క్వార్టర్ కౌన్సిలింగ్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**




రామగుండం ఏరియా-1లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో ఎన్.సి,ఎ,బి,ఓల్డ్ బి,సి టైప్ క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగి ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ మొత్తం 21 క్వార్టర్లకు గాను 10 మంది అప్లై చేసుకోవటం జరిగింది. ఇట్టి క్వార్టర్లను అర్హత పదవిని బట్టి ఆగురికి క్వార్టర్లను ఇచ్చారు. క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యస్.ఓ.టు జియం అంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 30 2025

# అంబర్ పేట లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు , ఏఐసీసీ సెక్రటరీలు విశ్వనాథ్, విష్ణు నాథ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ , సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి ,ఇతర ముఖ్య నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్**

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబర్ పేట చౌరస్తా లో బలహీన వర్గాల నాయకుడు యువజన కాంగ్రెస్ రాజకీయాల నుండి అనేక పదవులు పొంది అఖిల భారత ఎంపీల ఫోరం అధ్యక్షుడిగా చేసిన హనుమంతరావు గారి నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకున్నాం ఐదు సంవత్సరాల పోరాటం పంజాగుట్ట అంబేద్కర్ నుండి అంబర్ పేట అంబేదర్ విగ్రహావిష్కరణ వరకు కొనసాగింది ఏ సమావేశం పెట్టిన ఎక్కడ మాట్లాడిన హనుమంతరావు అంబేద్కర్ విగ్రహం గురించి మాట్లాడేదని ఏప్రిల్ నెల చాలా కీలకమైంది.ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రాం జయంతి,
ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి,
ఏప్రిల్ 14 డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి




ఏప్రిల్ బహుజన యోధులు జన్మించిన నెల అని బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని క్షేత్ర స్థాయిలో తీసుకుపోతున్న నేత రాహుల్ గాంధీ అని
భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న అసమానతలు తొలగించి జిత్నా అబాది ఉత్నే ఇసేదారీ అని బడుగు బలహీన వర్గాలకు గొంతెంతి మాట్లాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ
తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సుప్రీం కోర్టు నిర్ణయం మేరకు ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశాం.30- 40 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తూ హక్కుల కోసం పోరాడుతున్న చట్టం చేసే సబ్ కమిటీ సభ్యుడిగా తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ చేసుకొని రిజర్వేషన్లు అమలు చేసుకుంటున్నాంఅన్నారు
రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ , పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కుల గణన చేసుకొని బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం దానికి గవర్నర్ ఆమోదించారు.. ఏప్రిల్ 8 రాష్ట్రపతి కి పోయింది త్వరలోనే స్థానిక సంస్థలు,విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసుకుంటాంఅన్నారుఅంబేద్కర్ రాసిన రాజ్యాంగ రక్షణకు మనమంతా కలిసి కట్టుగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ పరిపాలన లో ప్రజాస్వామిక సంస్థలు దుర్వినియోగం కాలేదన్నారుసీబీఐ,ఈడి సంస్థలను అనుబంధ సంస్థలుగా చేసుకొని రాజ్యాంగాన్ని మార్చడానికి ఈస్ బార్ చార్ సౌ అని రాజకీయ మార్పులు కోరుకున్నారు..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారనిరాజ్యాంగానికి ప్రమాదం ఉంది..రాజ్యాంగానికి ప్రమాదం తెచ్చే పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి మనం ఆరోజు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనలేదు..ఇప్పుడు రాజ్యాంగ రక్షణలో పాల్గొనాలన్నారు దేశ ఐక్యంగా ప్రజాస్వామికంగా ఉండడానికి రాజ్యాంగ పరిరక్షణలో పాల్గొనాలి గాంధీ చంపిన ఆలోచన ఈనాడు కూడా అలాగే కొనసాగుతుంది రాబోయే కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాస్వామిక హక్కులు కాపాడుకోవాలన్నారు బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా మనం శపథం తీసుకొని ప్రజాస్వామ్యం ఉండాలి.. ప్రగతి శీలా భావాలు ఉండాలని రాజ్యాగాన్ని పరిరక్షించుకోవాలి స్వేచ్ఛ న్యాయ పేరుతో అందరూ సమానంగా ఉండాలి అని పిలిపిస్తున్నారు.. మనమంతా దిశగా పోవాలన్నారు

# కాళేశ్వరం పాపం బి.ఆర్.ఎస్ పాలకులదే

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

కాళేశ్వరం కూలిన పాపం ముమ్మాటికీ బి.ఆర్.ఎస్ పాలకులదే నని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి విరుచుకుపడ్డారు.
చేసిన నిర్వాకం చాలదన్నట్లు అసలు విషయాన్ని దృష్టి మరల్చేందుకు ఆ పార్టీ అసత్య ప్రచారానికీ పూనుకుందని ఆయన మండిపడ్డారు.
జాతీయ ప్రాజెక్టుల భద్రత సంస్థ వెల్లడించిన నివేదిక పై ఆయన తీవ్రంగా స్పందించారు.
ఈ రోజు సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,లోకసభ సభ్యులు బలరాం నాయక్,శాసనసభ్యులు సత్యనారాయణ నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఆర్&ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఇ. ఎన్.సి అనిల్ కుమార్ తదితరులతో కలసి ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే కాళేశ్వరం కూలిన దురదృష్టకరసంఘటన నిలిచి పోతుందన్నారు.
ఇంజినీరింగ్ వైఫల్యానికి ఇదో పరాకాష్ట అని ఆయన పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన ప్రాజెక్టు వారి హయంలోనే కూలి పోయిందన్నారు. మెడిగడ్డ, సుందిళ్ళ బ్యారేజిల నిర్మాణాలు పూర్తిగా కూలి పోయాయని ఎన్.డి.ఎస్.ఏ నివేదికలో స్పష్టం అయ్యిందని ఆయన చెప్పారు.
మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అవగాహన రాహిత్యానికి నిదర్శనంగా ఆయన అభివర్ణించారు. కాళేశ్వరం పేరుతో బి.ఆర్.ఎస్ పాలకులు చేసిన అప్పులు మూడు తరాలకు భారంగా పరిణమించగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందన్నారు.నాటి ప్రభుత్వం భారీ వడ్డీలతో చేసిన రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం సాలీనా 16,000 కోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో పాటు తెలంగాణా రైతాంగానికి మోయలేని భారంగా మారిందన్నారు.
ఎన్.డి.ఎస్.ఏ నివేదిక ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటించక పోగా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిబంధనల ఉల్లంఘనకు పాల్పడ్డట్లు తెలిపోయిందన్నారు.2019 నుండే నీళ్లు కారడం,పగుళ్లు ఏర్పడడం జరిగినా నాటి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతోటే ఇప్పుడూ ఈ పరిస్థితి దాపురించి కోట్లాది ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు వాస్తవానికి తుమ్మిడిహట్టి దగ్గర నిర్మించాల్సిన ఈ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో నిర్మించిన ప్రాజెక్టు ఏ రకంగా కూలిపోయిందన్న విషయాన్ని ప్రజలకు తెలియ జెప్పేందుకే మా యి ప్రయత్నమన్నారు
ప్రాజెక్టు నిర్మాణం కోసం కాకుండా పబ్లిసిటీ కోసం బి.ఆర్.యస్ పాలకులు తహ తహ లాడరని దాని ఫలితమే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా పరిణమించిందన్నారు.రెండు టీ.యం.సి ల నీటి సామర్థ్యం తో రూపొందించ బడిన బ్యారేజీ లలో 10 టి.యం.సి ల పై బడి నీటిని నిలువ చేసి పబ్లిసిటీ పబ్బం గడుపుకోవలని చూసిన బి.ఆర్.ఎస్ పాలకులకు వారి హయాంలోనే కూలిపోవడం వారి పరిపాలనా వైఫల్యాలను బహిర్గతం చేసిందన్నారు.తుమ్మిడి హట్టి వద్ద నీటి సౌలభ్యత లేదని బి.ఆర్.ఎస్ పాలకులు తప్పుడు ప్రచారం చేశారని అది ముమ్మాటికీ సత్యదూరమన్నారు.
రాష్ట్రానికి వేల కోట్లు నష్టపరిచడం ముమ్మాటికీ నేరంగా పరిగణించాలన్నారు.కాళేశ్వరం కూలడం అన్నది బి.ఆర్.ఎస్ పాలకుల వైఫల్యమే నని ఆయన తేల్చిచెప్పారు.
ఇది ప్రకృతితో జరిగిన వైఫల్యం ఎంత మాత్రం కాదని ముమ్మాటికీ ఇది ప్రజలను మోసగించాలన్న దుర్బుద్ధితో నాటి పాలకులు రాజకీయ అహంకారంతో తీసుకున్న నిర్ణయమే నని ఆయన దుయ్యబట్టారు.
అందుకు బాధ్యత వహించాల్సిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్.డి.ఎస్.ఏ ను విమర్శించడం అంటే అది ఆయన అహంకారానికి దర్పం పడుతుందన్నారు.
ఎన్.డి.ఎస్.ఏ కాళేశ్వరం ప్రాజెక్టు పై వెలువరించిన నివేదికను చూస్తుంటే ఇది తెలంగాణా రాష్ట్రానికి జరిగిన తీరని అన్యాయమని తెలంగాణా ప్రజల మనోభావాలను గాయపర్చిన సందర్భంగా ఆయన పేర్కొన్నారు.
ఖమ్మం జిల్లాలో నిర్మించ తల పెట్టిన సీతారామ సాగర్ ప్రాజెక్టు అనుమతుల కోసం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖను సంప్రదించినపుడు కాళేశ్వరం ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకుని తిరస్కరించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
ఎన్ డి ఎస్ ఏ నివేదికను అనుసరించి బ్యారేజీలను పునరుద్దరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సాంకేతిక నిపుణులతో చర్చించి భవిష్యత్ ప్రణాళికలు రూపొందించ నున్నట్లు ఆయన వెల్లడించారు.
ఇంతటి విపత్తుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు
వాటర్ మేనేజ్మెంట్,ల్యాండ్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ వంటి సాంకేతిక శిక్షణా సంస్థను బలోపేతం చేసే ఇంజినీర్లకు శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు
తుమ్మిడి హట్టిని ఆధారం చేసుకుని ప్రాణహిత-చేవెళ్ల పునరుద్ధరించే అంశంపై ఆయన స్పందిస్తూ నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ అధ్యయనం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రాంత విలన్ అనడం సరికాదు

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రాంత విలన్ అంటూ సంబోధించడాన్ని గోదావరిఖని ప్రాంత కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలపై కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ తో కేసీఆర్ కు అప్పగిస్తే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కులేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకుంటే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా ఒక్కసారి ఆలోచించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని,




దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని పచ్చి అబద్ధాలు చెప్పించి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు బస్సు ఫ్రీ చేసిందని,ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ చేసిందని, 500 రూపాయలకే గ్యాస్ బండ ఇస్తుందని, రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని తెలిపారు. ప్రజలకు ఇంత చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదునాం చేయడానికే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పెట్టినట్లు ఉందని అన్నారు. రజతోత్చవ సభలో కేసీఆర్ మాటలు వింటే అధికారం కోల్పోతామన్న బాధ, అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డిని ఎలా గద్దె దింపాలి, మళ్ళీ అధికారంలో ఎలా రావాలన్నా తపనే కానవచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏమి ఆగం కాలేదని ఒక కేసీఆర్, కేసీఆర్ కుటుంబం మాత్రమే ఆగమైందని అన్నారు. కేసీఆర్ ఎంత మొత్తుకున్నా అధికారంలోకి రావడం కల అని, ప్రజా పాలన వైపే ప్రజలంతా ఉన్నారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్, కళ్యాణి సింహాచలం, కౌటం సతీష్, మాలెం మధు, కొమ్ము వేణు, దొంతు శ్రీనివాస్,అల్లి శంకర్,

## నేడు గౌరవ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి పర్యటన (తేది:30-04-25 ) కార్యక్రమం వివరాలు

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

నేడు ఉదయం 10-00లకు చెన్నూర్, 11 -00 గంటలకు సిరివంచ పలు వివాహ శుభకార్యలలో పాల్గొననున్నారు
నేడు ఉదయం 12-00లకు సరస్వతి పుష్కరాలకు సంబంధించి కాళేశ్వరం దేవాలయం వద్ద రివ్యూ కార్యక్రమంలో పాల్గొననున్నారు
నేడు మధ్యాహ్నం 2-00కు బొమ్మపూర్, కాటారం, భూపాల్ పల్లి లలో పలు వివాహ శుభకార్యలలో పాల్గొననున్నారు నేడు సాయంత్రం 5 -00 లకు కమాన్ పూర్ మండలం నాగారం(లింగాల) గ్రామంలో పెద్దమ్మ దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొననున్నారు

# యువజన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ఎల్బీనగర్ లో జరిగిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**




కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

యువజన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి మీ నాయకత్వాన్ని చట్టసభల్లో వెళ్లేలా శ్రమ పడండి స్థానిక సంస్థలు,సహకార ఎన్నికలు ఏ ఎన్నిక. అయినా యువజన కాంగ్రెస్ పాత్ర ఉండాలన్నారు రాహుల్ గాంధీ గారు స్వయంగా యువజన కాంగ్రెస్ ముందుకు పోవాలని సూచిస్తున్నారు దేశ భవిష్యత్తు యూత్ కాంగ్రెస్ మీద ఉంది యువజన కాంగ్రెస్ మీద బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు క్షేత్ర స్థాయిలో యూత్ కాంగ్రెస్ నేతలు పని చేయాలి..మీ పని విధానం మెరుగుపర్చుకోవాలి రాజకీయాల్లో పని చేసుకుంటూ పోతే శ్రమపడితే పలితం అదే వస్తుంది తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టాన్ని చేశాం..అని దేశ వ్యాప్తంగా కుల గణన చేసి దిక్సూచిగా మారం యువజన కాంగ్రెస్ పార్టీకి గుండె లాంటిందన్నారు కాంగ్రెస్ పార్టీ నడవడానికి మీ శ్రమ దారిపోయండి .. 1987 లో %ంతీతీ% కాలేజి అధ్యక్షిగా ఎన్నికయ్య.. విద్యార్థి సంఘ ఎన్నికలు లేకపోయి ఉంటే నేను ఈరోజు రాజకీయాల్లోకి వచ్చేది కాదన్నారు నేను జిల్లా %చీూఖ×% అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు నేను రాజకీయ కుటుంబాల నుండి రాలేదన్నారు దేశ వ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో కాలేజీలకు ఎన్నికలు లేవు మన ప్రభుత్వాలు ఉన్న దగ్గర విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగితే రాజకీయాల్లోకి నూతన యువతరం వస్తుంది సమర్థవంతమైన సమకాలీన రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంటుందన్నారు విద్యార్థి సంఘ ఎన్నికలు జరగాలి..క్రియాశీలక రాజకీయల్లో యువత పాత్ర పోషించాలి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి... జూన్ జూలై లో ఎన్నికలు వస్తాయి యువకుల కే ప్రధాన్యత ఉంటుంది..యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలన్నారు

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

పెద్దపెల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన జస్టిస్ సునీతా కుంచాల ను మంగళవారం జిల్లా కోర్టు లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

# .సన్న వడ్ల కి రూ. 500 బోనస్ పై రైతులు సంతోషంగా ఉన్నారు జగ్గారెడ్డి



కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

రైతు రుణమాఫీ పై ఇచ్చిన మాట ప్రకారం.. సీఎం రేవంత్ చేశారని
. కాంగ్రెస్ పార్టీ చేసిన రుణమాఫీకి... కేసీఆర్ చేసిన రుణమాఫీకి తేడా ఉందన్నారు
. ఏడాది లో 22 వేల కోట్లు మాఫీ చేశారు సీఎం రేవంత్
పదేళ్లలో కేసీఆర్ చేసిన మాఫీ 20 వేల కోట్లు అని
ఏడాదిలో 22 వేల కోట్లు మాఫీ చేయడం గొప్పనా..?
పది ఏండ్లలో 20 వేల కోట్లు ఇవ్వడం గొప్ప నో చెప్పాలి
ఐదేళ్లు సమయం ఉన్నా... CM రేవంత్ లాగలేదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.
తెలంగాణ రైతులు తేడాని గమనించాలని
సన్న వడ్ల కి రూ. 500 బోనస్ పై రైతులు సంతోషంగా ఉన్నారన్నారు
. ఐదు ఎకరాల్లో సాగు చేస్తే..75 వేలు బోనస్ వస్తుందన్నారు
. రైతులను తప్పుదోవ పట్టించేలా కేసీఆర్ మాట్లాడుతున్నారు
. సన్నబియ్యం తో సీఎం రేవంత్...మంత్రి ఉత్తం లను శెభాష్ అంటున్నారు ప్రజలు గొప్పలు చెప్పడం లేదు... వాస్తవంఅని అన్నారు